మంత్రి పదవులే స్వీకరించిన, కాంగ్రెసువారు ప్రజలకు కాంగ్రెసుపై విశ్వాసాభిమానాలు పోతవేమో. ఇది చాలాచోట్ల వాగ్దానంచేసినట్లు చేయడానికి వీలుండేది కాంగ్రెసుకు తీరని దెబ్బకాదా? కాదు.—అట్లు చేయటానికి వీలుంటేగా—వారిపై. నూతన రాజ్యాంగం అమల్లోకి వచ్చేసింది; ప్రజాబాహుళ్యానికి, యింకా 'రాడికల్' గ్రూఫ్స్'కి దాని ప్రభ కనబడుతూంది.

---

## ఏరుతున్నావా?

ఏరుతున్నావా? పరక లేరుతున్నావా?
సరుకు జవ్వ చురకవేసి సాగనంపెనీ!
పిల్ల మో మింతసేసి,
కళ్ళ నీ రోడియుండు,
గుండె జల్మన్న దేమో,
ఉండిపోతే: నిల్చుండిపోయె—
ఊళ్ళో బిచ్చంబుమాని, చేలో తానిచ్చకొలది,
ఆ లా కోసీన పనలు, ఆరీ ఆరీన జాడే
మోపు కట్టీన తీరే, మోపు మోసీన తెన్నే
జారీ పడీన పరక, లేరుతున్నావా?
అన్న నాయన్న యెవరు?
ఎవరు లేరు, భయములేదు, భాగ్య దేవరవు!

వ్రాలు నాకాశాన
కగ్రొబాకు నెఱజీఱ
పొగను సాంధ్యకాంతి
వెఱ్ఱిపిల్లా!

ఎన్ని మొగాలైన, ఎన్నెన్ని నగలైన, ఎన్ని తొడి
గీన త్రైక
లెన్ని కట్టీన కోక లెన్ని చుట్టీనపాగ, లెన్ని
వేసీనకుప్ప,
లెన్ని పోసీన రాసు, లైనా మెఱుపెక్కించి,
మఱపించుఁబని

కాని

నీచిన్న చెలువూను నాచికొనగలేదు.
తోచీతోచని యట్టు లూచచివరగింజ
లు లివు గొల్వగనెత్తు వాచవుల తల్లడిల
నీచిన్ని గొనబూనుదో కోనగలేదు.
అస్తమయపు శోభ విన్యస్తమయినదై
నీయందు నొకవి పర్యస్తము రానీదు.
ఒక పరక, ఒక గింజ, నొకచోట నిలుచుండి
వికలుపితవుగాక, నికట మందేరికో
పక్షిలాగున్నావు, అక్షీణమగు స్వేచ్ఛ
భయములేదు, నిత్యభాగ్య దేవతవు!

కవికొం—డల వెంకటరావు